గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ శ్రీ బి.శివ శంకర రావు

సి.ఎం.ఎ.నెం.18/2015 మరియు సి.ఎం.ఎ.ఎం.పి.నెం.338/2015

ఉమ్మడి ఉత్తర్వు:-

*(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుబాష్ రెడ్డి గారిచే వెలువరించబడినది.)*

సీనియర్ సివిల్ జడ్జి, జగిత్యాల కోర్టు వారు ఓ.పి.సంఖ్య. 16/2013లో తేది.03-09-2013నాడు జారీ చేసిన ఉత్తర్వు మరియు డిక్రీకి వ్యతిరేకముగా, హిందూ వివాహ చట్టములోని విభాగము 28 క్రింద సి.ఎమ్.ఎ. సంఖ్య.18/2015 దాఖలు చేయబడేను. అప్పీలుదారుడు/భర్త ప్రతివాది/భార్యకు వ్యతిరేకముగా, హిందూ వివాహ చట్టములోని విభాగము 13(1) (ఐఎ) క్రింద వేసిన దరఖాస్తులో తేది.17-05-2011 నాడు జరిగిన వారి వివాహమును రద్దు పర్చమని కోరగా, దానిని కొట్టివేసిరి.

అప్పీలు పరిష్కారము కొరకు ఉండగా అప్పీలు దారుడు/భర్త సి.ఎం.ఏ.ఎం.పి.సంఖ్య.338/2015ను సి.పి.సి.లోని ఆర్డర్ XXIII నిబంధన 3 క్రింద దాఖలు చేసి, రాజీ విషయము, రాజీ షరతులననుసరించి ఇరువైపుల కక్షిదారులు, వారి తరపు న్యాయవాదులు సంతకములు చేసినందున, రికార్డు చేసి, విడాకుల డిక్రీని మంజూరు చేయగోరెను.సి.ఎం.ఎ.ఎం.పి.సంఖ్య.338/2015కు జత పరిచిన ప్రమాణ పత్రములో ఈ విధముగా పేర్కొనెను. అప్పీలు పెండింగ్ లో ఉన్న సమయములో, పెద్ద మనుషుల జోక్యముతో కక్షిదారులిరువురి మధ్య గల విభేదములు సర్దు కాబడి, రాజీ యొక్క షరతులకు లోబడి విడాకులు తీసుకొనుటకు కక్షిదారులిరువురూ నిర్ణయించుకొనిరి.

రాజీ విజ్ఞప్తిని మేము పరిశీలించగా, అప్పీలు దారుడు నగదు రూ.3,50,000 శాశ్వత మనోవర్తి క్రింద ప్రతివాది-భార్యకు ఇచ్చెననియు, అంతేకాక, జగిత్యాల మండలములోని లింగంపేట్

ఎస్.నెం.336/బి శివారులో గల ఎ.0.6½ గుంటల వైశాల్యము గల భూమిని, అతని మైనరు కొడుకైన మహేందర్ పేరున బదిలీ చేసెనని గమనించితిమి.

విషయము విచారణకు వచ్చినప్పుడు, కక్షిదారులిద్దరూ హాజరైరి, వారి మధ్య సర్దుబాటు జరిగినందున, అట్టి రాజీ విజ్ఞప్తుల యొక్క షరతుల ననుసరించి వారికి విడాకులు మంజూరు చేసి, వివాహాన్ని రద్దు చేయవలసినదిగా వారు మనవిచేసిరి.

పిటిషనరుకు మద్దతుగా దాఖలు చేసిన ప్రమాణ పత్రములో చెప్పబడిన కారణముల వలననూ, రాజీ విజ్ఞప్తి లోని షరతుల, నిబంధనల ననుసరించి కక్షిదారులిరువురూ మధ్య ఏర్పడిన దృష్ట్యా, సి.ఎం.ఎ.ఎం.పి.సంఖ్య.338/2015 ఆమోదించబడెను. ఫలితముగా,రాజీ విజ్ఞప్తుల షరతులననుసరించి, సి.ఎం.ఎ.సంఖ్య. 18/2015 పరిష్కరించబడెను. మరియు అప్పీలుదారుడు, ప్రతివాదుల మధ్య జరిగిన వివాహము రద్దు చేయబడినది.రాజీ విజ్ఞప్తుల లోని షరతులు డిక్రీలోని భాగముగా నుండును.

15.ఆ క్రమములో, ఇతర దరఖాస్తులు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడతాయి. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు

తేదీ.15.04.2015